క్లుప్తంగా

కాంగ్రెస్ కార్యకర్తలకు బీమా చెక్కుల పంపిణీ


కార్యకర్త కుటుంబానికి చెక్కు అందజేస్తున్న తిరుపతిరెడ్డి

కొడంగల్: కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా సభ్యత్వం ఉన్న వారు పలువురు మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు బీమా చెక్కులను బుధవారం ఆ పార్టీ నేతలు అందజేశారు. హస్నాబాద్‌కు చెందిన బోయిని శ్యామమ్మ కుటుంబ సభ్యులకు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి రూ.2లక్షల బీమా చెక్కును అందజేశారు. అదే విధంగా దుద్యాలలో కర్ని అశోక్, చిల్‌ముల్ మైలారంలో బాలకిష్టయ్య, బిచ్చాల్‌లో శరణ్‌కుమార్, ఉడిమేశ్వరంలో యాలాల లక్ష్మీ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ హస్నాబాద్ గ్రామ అధ్యక్షుడు భీమయ్య, అంజిలయ్య, వెంకటయ్య, మదన్, జావిద్, నర్సింహులు, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా మల్లికార్జున కల్యాణోత్సవం

పూడూరు: అంగడిచిట్టంపల్లి భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. తెల్లవారుజామున అగ్నిగుండం అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగించారు. ఉత్సవంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి రూ.51 వేలు, మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి రూ.51వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ యాదవరెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల రాజకీయం విద్యార్థులకు శాపం'

కుల్కచర్ల: విద్యార్థుల జీవితంలో కీలకమైన పదో తరగతిలో ఉత్తీర్ణశాతం తగ్గడం సిగ్గుచేటని కాంగ్రెస్ పరిగి బ్లాక్‌టు అధ్యక్షుడు భరత్ కుమార్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు చెప్పకుండా.. రాజకీయాలు చేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ఆరోపించారు. ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఎన్నికల్లో తిరగడం వంటివి చేయడంతో నేడు నిరుపేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించలేకపోయారని, ఉద్దేశపూర్వకంగా సెలవులు పెట్టి, పాఠాలు చెప్పని ఉపాధ్యాయులపై డీఈఓ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

15 నుంచి సీఎం కప్ టోర్నీ

12వ తేదీ వరకు దరఖాస్తుకు గడువు


పెద్దేముల్: మాట్లాడుతున్న ఎంపీపీ అనురాధ

తాండూరు టౌన్: ఈ నెల 15వ తేదీ నుంచి 17 వరకు సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాండూరు మండల పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టోర్నీలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, పరుగు పందెం పోటీలు ఉంటాయని, 15 నుంచి 36 ఏళ్ల వయసు లోపు గల యువతీ యువకులు ఈ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. పోటీలు స్థానిక సెయింట్ మార్క్స్ పాఠశాల గ్రౌండ్‌లో జరుగుతాయని, ఈ నెల 12వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ జిరాక్స్ ప్రతిని జత చేయాలన్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: ఈ నెల 15 నుంచి 17 వరకు సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శైలజారెడ్డి తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు ఈ నెల 12వ తేది సాయంత్రం 5గంటల లోపు మండల పరిషత్ కార్యాలయంలో రిజిష్టర్ చేసుకోవాలని ఆమె సూచించారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, పరుగు పందేలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

యాలాలలో..

యాలాల: సీఎం కప్–2023 క్రీడా మండల స్థాయి క్రీడా పోటీలకు ఆసక్తిగల వారిని ఆహ్వానిస్తున్నట్లు ఎంపీపీ బాలేశ్వర్‌గుప్తా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 15 నుంచి 36 సంవత్సరాల యువతీయువకులు సర్పంచ్, ఎంపీటీసీలకు తమ వివరాలను ఇవ్వాలని సూచించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించే పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామని చెప్పారు.

ప్రోత్సహించడానికే..

పెద్దేముల్: క్రీడలను ప్రోత్సహించడం కోసమే చీఫ్ మినిస్టర్ కప్ 2023 క్రీడా పండుగకు ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రీకారం చుట్టారని ఎంపీపీ అనురాధ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె అధికారులతో మాట్లాడారు. ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించే పోటీలకు 15 ఏళ్ల నుంచి 36 ఏళ్ల వారు అర్హులని చెప్పారు. పోటీలకు ఎంపీపీ అధ్యక్షుడిగా, ఎంపీడీఓ కన్వీనర్‌గా, జెడ్పీటీసీ, తహసీల్దార్, ఎస్ఐ, ఎంఈఓ, పీఈటీలు సభ్యులుగా ఉంటారని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐ అన్వేష్‌రెడ్డి, ఎంఈఓ వెంకటయ్య, పీఈటీలు తదితరులు ఉన్నారు.

అత్తెసరు శాతంతో అట్టడుగు!

పదో తరగతి ఫలితాల్లో జిల్లా పూర్తిగా వెనుకబడి పోయింది. అత్తెసరు (59.46) శాతంతో మమ అనిపించింది. కొన్ని పాఠశాలల్లో అరకొర మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. వారూ గట్టెక్కలేక పోయారు. మండల విద్యాధికారులు పనిచేసే చోట కూడా సున్నా ఫలితాలు రావడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా.. ఫలితాల్లో చతికిలబడినా.. సాధించిన ఫలితాల్లో బాలికలదే పై చేయి కావడం గమనార్హం.

- 'పది' ఫలితాల్లో చతికిల బడిన జిల్లా
- అన్ని మండలాల్లో గతితప్పిన పర్సెంటేజ్


యం.కీర్తి 10 జీపీఏ


శిరీష 9.8 జీపీఏ


హర్షితారెడ్డి 9.7 జీపీఏ


వంశీ 9.2 జీపీఏ


శ్రావణి 9.0 జీపీఏ


ప్రహ్లాద్ 9.3 జీపీఏ


శ్రీయ 9.3 జీపీఏ


నవనీత 9.3 జీపీఏ


గణేశ్ 9.7 జీపీఏ


అరవింద్ కుమార్ 9.2 జీపీఏ


ఆంజనేయులు 9.2 జీపీఏ


ఉమాదేవి 9.2 జీపీఏ


రక్షిత 8.8 జీపీఏ


శ్రావణి 8.3 జీపీఏ


రేణుక 9.7 జీపీఏ


వర్షితరెడ్డి 9.5 జీపీఏ


మణిదీప్ 9.2 జీపీఏ


సవిత 9.0 జీపీఏ


జస్వంత్ 8.8 జీపీఏ


షేక్ మునీఫ్ 9.5 జీపీఏ


అంబిక 9.0 జీపీఏ



కె.సంజన, 9.0 జీపీఏ


ఈ.గీత, 9.0 జీపీఏ


లలిత 9.8 జీపీఏ


మేఘన 9.7 జీపీఏ


శ్రీరామ్ 9.8 జీపీఏ


హరిప్రసాద్ 9.7 జీపీఏ


వరుణ్‌తేజ్ 9.5 జీపీఏ


వైశాలి 9.7 జీపీఏ


బిందు 8.8 జీపీఏ


కె.వైష్ణవి 9.5 జీపీఏ


అక్షరసాయి 9.3 జీపీఏ


మహేందర్ 9.2 జీపీఏ

నవాబుపేట: పదో తరగతి ఫలితాల్లో నవాబుపేట మండల విద్యార్థులు 49 శాతం ఉత్తీర్ణత సాధించారు. మండలంలో మొత్తం 398 మంది పరీక్ష రాయగా 195 మంది విద్యార్థులు (49శాతం) పాసయ్యారు. ఉత్తీర్ణత సాధించిన 195 మందిలో.. మహాత్మజ్యోతిరావ్‌పూలే పాఠశాలకు చెందిన ఎస్ ఉదేష్‌రాథోడ్ 10 జీపీఏ సాధించాడు. ఇదిలా ఉండగా చిట్టిగిద్ద (ఎంఈఓ పని చేసే పాఠశాల)లో ముగ్గురు పరీక్ష రాయగా.. ముగ్గురూ ఫెయిల్ అయ్యారు.

మోమిన్‌పేటలో 36శాతం

మోమిన్‌పేట: మోమిన్‌పేట మండలం ప్రభుత్వ పాఠశాలల్లో 36 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో 41శాతం పాసయ్యారు. మండలంలోని 12ఉన్నత పాఠశాలలకు చెందిన 320మంది పరీక్ష రాయగా.. 117మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో 34 విద్యార్థినులకు 14మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ ఏడాది కూడా బాలికలే 8.7జీపీఏ సాధించి ఉత్తములుగా నిలిచారు. మేకవనంపల్లి ఉన్నత పాఠశాలలో వందన 8.7జీపీఏ, శిరీష 8.5, మోమిన్‌పేట బాలికల పాఠశాలలో వైష్ణవి 8.3, వెల్‌చాల్ ప్రత్యూష 8.0, మోమిన్‌పేట ఉర్దూ మీడియం పాఠశాలలో ఫరితున్నీసా 8.0జీపీఏ సాధించారు. మోమిన్‌పేట బాలుర పాఠశాలలో 19మందికి ఒక్కరు మాత్రమే పాస్ కాగా.. ఎన్కతలలో 10కి పదిమంది ఫెయిల్ అయ్యారు. గతేడాది 89శాతం ఉత్తీర్ణత సాధించగా.. ప్రస్తుతం 36శాతానికి పడిపోయింది.

దౌల్తాబాద్‌లో తగ్గిన ఫలితాలు

దౌల్తాబాద్: పదిలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. మండలంలో 7 ఉన్నత పాఠశాలలు, 1 కేజీబీవీ పాఠశాలల్లోని 435 మంది పరీక్ష రాయగా.. ఇందులో 36శాతం 165 మంది ఉత్తీర్ణత సాధించారు. దౌల్తాబాద్ జెడ్పీలో 107కు 44 మంది, బిచ్చాల పాఠశాలలో 27కు 5మంది, బాలంపేటలో 81కి 24మంది, చల్లాపూర్‌లో 54కు 23, కుదురుమళ్లలో 47కి 19, చంద్రకల్‌లో 20కి 8, గోకఫసల్‌వాద్‌లో 59కి 21, కేజీబీవీలో 40కి 13 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో బాలంపేట పాఠశాలకు చెందిన బిందు 8.8జీపీఏతో మండల టాపర్‌గా నిలిచారు.

కోట్‌పల్లి మండలంలో

కోట్‌పల్లిలో 151 మంది పరీక్ష రాయగా 75మంది ఉత్తీర్ణులై 49.66 శాతంతో సరిపెట్టుకున్నారు. కేజీబీవీ కోట్‌పల్లిలో 45కు 30, మోత్కుపల్లి 21కి 6, బార్వాద్ 21కు 12, ఎన్నారం 11కు 7, రాంపూర్ 9కి 2, జెడ్పీహెచ్‌ఎస్ కోట్‌పల్లి 44కు 18 మంది పాసయ్యారు. వీరిలో శ్రావణి మోత్కుపల్లి జెడ్పీహెచ్‌ఎస్ 9.0 గ్రేడ్ సాధించి టాపర్‌గా నిలిచారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: కుల్కచర్ల, చౌడాపూర్ మండలాల్లో పది ఫలితాలు నిరాశజనకంగా కనిపించాయి. ఏ ఒక్క పాఠశాల కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించలేకపోయింది. కుల్కచర్ల 52శాతం ఫలితాలు రాబట్టగా.. చౌడాపూర్ 69శాతం సాధించింది. కొత్తపల్లి జెడ్పీలో 91శాతంతో ఉమ్మడి కుల్కచర్ల మండలంలో మొదటిస్థానం దక్కించుకుంది. ప్రభుత్వ మోడల్ స్కూల్‌కు చెందిన ప్రహ్లాద్ 9.3, శ్రీయ 9.3, కేవీఎం విద్యార్థిని నవనీత 9.3 సాధించి మొదటి స్థానంలో నిలిచారు.

94.59 శాతం నుంచి 32.60కు డౌన్

ధారూరు: ధారూరు మండలంలోని 9 ఉన్నత పాఠశాలల్లో 319 మంది పరీక్ష రాయగా.. 104 విద్యార్థులు ఉత్తీర్ణత (32.60 శాతం) సాధించారు. గతేడాది 94.59 నుంచి 32.60 శాతానికి పడిపోయింది. కుక్కింద పాఠశాల విద్యార్థిని రక్షిత 8.8గ్రేడ్, నాగసందర్ పాఠశాల విద్యార్థిని శ్రావణి 8.3 జీపీఏ, నాగారం పాఠశాల విద్యార్థిని సమ్రీన్ బేగం 8.2 జీపీఏ సాధించి మండల ప్రథమ, ద్వితీయ, తృతీయ టాపర్లుగా నిలిచారు.

పూడూరులో..

పూడూరు: పది ఫలితాల్లో మండల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. చన్గోముల్ పాఠశాలకు చెందిన విద్యార్థి పావని 9.8 జీపీఏ, ఎన్కేపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌కు చెందిన సి.బిందు 9.8 జీపీఏ, పి.కవిత 9.2 జీపీఏ, కె.వర్షిత్‌రెడ్డి 9.2 జీపీఏ సాధించారు. మండలంలో 12 పాఠశాలల్లో 467 మంది పరీక్ష రాయగా 262 మంది పాస్ అయ్యారని ఎంఈఓ హరిశ్చందర్ తెలిపారు.

మర్పల్లిలో 22 శాతం

మర్పల్లి: పది ఫలితాల్లో మండలం 22 శాతం సాధించింది. 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా బాలికల గురుకులం, ఎస్టీ ఆశ్రమ గురుకులం, ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన విద్యార్థులు మొత్తం 405 మందికి, 398 మంది పరీక్ష రాయగా.. 86 మంది మాత్రమే (22 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

తాండూరు రూరల్‌లో..

తాండూరు రూరల్: జినుగుర్తి మోడల్ స్కూల్లో చదువుకున్న రేణుక పది ఫలితాల్లో 9.7 గ్రేడ్ సాధించింది. చెంగోల్ పాఠశాల విద్యార్థి వర్షితరెడ్డి 9.5 గ్రేడ్ సాధించారు.

సగానికి సగం

యాలాల: పదో తరగతి ఫలితాల్లో ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సగానికి సగం పడిపోయింది. గతేడాది 96 శాతం ఉత్తీర్ణత సాధించిన యాలాల మండలం.. ఈసారి 52 శాతంతో సరిపెట్టుకుంది. మండలంలో 10 ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ పాఠశాలల నుంచి 737 మంది పరీక్ష రాయగా.. 386 మంది ఉత్తీర్ణత సాధించారు.

పెద్దేముల్‌లో 31 శాతం

పెద్దేముల్: మండలంలో పదో తరగతి ఫలితాలు పడిపోయాయి. 11 ఉన్నత పాఠశాలల్లో మొత్తం 495 మంది పరీక్ష రాయగా.. 157 మంది ఉత్తీర్ణత (31శాతం) సాధించారు. పెద్దేముల్ తెలుగు మీడియంలో 97కు 24 మంది, బాలుర పాఠశాలల్లో 87కు 44, బాలికల పాఠశాలల్లో 36కు 14, అడ్కిచెర్లలో 14కు ముగ్గురు, ఇందూరులో 44కు ఇద్దరు, ఇందూరు ఉర్దూ మీడియంలో 12కు ముగ్గురు, కందనెల్లిలో 48కి 16, మంబాపూర్‌లో 83కు 15, మారేపల్లిలో 16కు 5, తట్టెపల్లిలో 21కి 10 మంది, కేజీబీఎస్ మారేపల్లిలో 37కు 21 మంది ఉత్తీర్ణత సాధించారు.

46 శాతంతో సరి..

దోమ: పది ఫలితాల్లో మండలం 50 శాతానికి మించలేదు. 11 జిల్లా పరిషత్ పాఠశాలలు ఉండగా.. 412 మంది పరీక్ష రాయగా.. 188 పాసయ్యారు. దిర్సంపల్లి, గుండాల, బడేంపల్లి పాఠశాలలు 60 శాతంపైగా ఉత్తీర్ణత సాధించినప్పటికీ.. మిగతా ఏ పాఠశాలలు 50 శాతం సాధించలేదు. మొత్తం 46 శాతంతో సరిపెట్టాయి. దిర్సంపల్లి పాఠశాల విద్యార్థి సంజన 9.0 గ్రేడ్ సాధించగా, దోమ జిల్లా పరిషత్‌తో చదివిన గీత 9.0 గ్రేడ్ సాధించింది.

మండల టాపర్‌గా లలిత

వికారాబాద్ అర్బన్: వికారాబాద్ మండలంలో మొత్తం 806మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 469 మంది పాసయ్యారు. ఎస్ఎల్‌బీ 98.72 శాతం, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కొత్తగడి 97.5 శాతం సాధించగా, మద్గుల్ చిట్టంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ 15.78 శాతంతో చివరిలో నిలిచింది. కేజీబీవీకి చెందిన లలిత 9.8 జీపీఏతో మండల టాపర్‌గా.. జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలకు చెందిన మేఘనా సాయి 9.7 జీపీఏతో ద్వితీయ స్థానంలో నిలిచింది.

కవలల ప్రతిభ


హారిక 9.2 జీపీఏ


హర్షిత 8.5 జీపీఏ


మొగావత్ చిట్టి 8.2 జీపీఏ

మర్పల్లి: పదో ఫలితాల్లో దామస్తాపూర్ గ్రామానికి చెందిన కవల పిల్లలు మండల టాపర్లుగా నిలిచారు. స్థానిక మోడల్ పాఠశాలలో చదివిన ఈ అక్కా చెల్లెళ్లు హారిక 9.2 గ్రేడ్ సాధించి టాపర్‌గా నిలవగా.. చెల్లెలు హర్షిత 8.5జీపీఏతో ద్వితీయ స్థానంలో నిలిచింది. అదే విధంగా కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని చిట్టి 8.2తో మూడో స్థానంలో నిలిచింది.

గురుకుల విద్యార్థుల హవా..

అనంతగిరి: పది ఫలితాల్లో వికారాబాద్ పట్టణంలోని సంఘం లక్ష్మీబాయి గురుకుల పాఠశాల విద్యార్థినులు ఉత్తమ మార్కులు సాధించారు. 78 మంది పరీక్ష రాయగా 77మంది (98.72) పాసయ్యారు. వైశాలి 9.7జీపీఏతో టాపర్‌గా నిలిచింది. కాగా.. సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థుల్లో 97.4 శాతం మంది పాసయ్యారు. ఎం.కీర్తి 10 జీపీఏ సాధించి టాపర్‌గా నిలిచారు. టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ మోమిన్‌పేట విద్యార్థులు 77కు 66మంది ఉత్తీర్ణులయ్యారు. వైష్ణవి 9.5 జీపీఏతో టాపర్‌గా నిలిచింది. టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ అనంతగిరిపల్లికి చెందిన విద్యార్థులు 77 మందికి 60మంది పాసయ్యారు. 78శాతం ఫలితాలు వచ్చాయి. మహేందర్ 9.2 జీపీఏ సాధించారు. శివారెడ్డిపేట మైనార్టీ బాలుర రెసిడెన్షియల్ విద్యార్థులు 32 మంది పరీక్ష రాయగా (90శాతం) 30మంది పాసయ్యారు. శివారెడ్డిపేట మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ విద్యార్థులు 40 మందికి 37 మంది పాసయ్యారు. డి.అక్షరసాయి 9.3 జీపీఏతో టాపర్‌గా నిలిచింది.

పరిగిలో..

పరిగి: పది ఫలితాల్లో గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో 12 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక కేజీబీవి, మోడల్ స్కూల్, మహాత్మజ్యోతిరావుపూలే బాలికల గురుకుల, సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం కలిపి 1,080 మంది పరీక్ష రాయగా.. 749 మంది (69 శాతం) పాసయ్యారు. మహాత్మజ్యోతిబాపూలే గురుకుల విద్యార్థులు శ్రీరామ్9.8, హరిప్రసాద్ 9.7, వరుణ్‌తేజ్ 9.5జీపీఏ సాధించారు.

66 శాతం మంది ఫెయిల్

బషీరాబాద్: సంచలనం సృష్టించిన పదో తరగతి పేపర్ లీక్ ఘటన విద్యార్థుల ఉత్తీర్ణతపై తీవ్ర ప్రభావం చూపింది. ఈ ఘటన మొదట తాండూరులోనే జరగడంతో అధికారులు, పోలీసులు పరీక్ష కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు, హడావుడి చేయడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. దీంతో ఎన్నడూ లేనివిధంగా ఈ సారి టెన్త్ రిజల్ట్ చాలా తగ్గిపోయింది. గతేడాదిలో 88.30 శాతం ఉండగా.. ఇప్పుడు 34.57 శాతానికి పడిపోయింది. మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలల్లో 538 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 186 మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు.

సల్బత్తాపూర్‌లో సున్నా..

బంట్వారం: పది ఫలితాల్లో సల్బత్తాపూర్ జెడ్పీహెచ్‌ఎస్ సున్నా ఫలితాలు సాధించింది. ఇక్కడి నుంచి నలుగురు విద్యార్థులు పరీక్ష రాయగా.. ఒక్కరు కూడా పాస్ కాలేదు. కేజీబీవీ బంట్వారంలో 35కు 9 మంది అత్తెసరు పాయింట్లతో బయటపడ్డారు. బంట్వారంలో 23కు ముగ్గురు, తొర్మామిడి ఉర్దూ మీడియంలో 11కు ఒకరు, జెడ్పీహెచ్‌ఎస్ తొర్మామిడి 34కు 7, టీఎస్ఎంఎస్‌లో 96కు 46 మంది పాసయ్యారు. టీఎస్ఎంఎస్ విద్యార్థి వంశీ 9.2 గ్రేడ్ సాధించాడు. అలాగే టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ బంట్వారంలో 75కి 69 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో శిరీష 9.8, హర్షితారెడ్డి 9.7 గ్రేడ్‌లు సాధించి టాపర్లుగా నిలిచారు.

ప్రభుత్వ విద్యార్థుల హవా

కొడంగల్: పది ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మండల పరిధిలో 555 మంది పరీక్ష రాయగా.. 333 మంది ఉత్తీర్ణత సాధించారు. మహాత్మా జ్యోతిరావ్‌పూలే గురుకులం విద్యార్థి గణేశ్ 9.7 జీపీఏతో మండల టాపర్‌గా నిలిచారు. అదే పాఠశాలలో చదువుతున్న అరవింద్‌కుమార్, ఆంజనేయులు 9.2 సాధించారు. కస్తూర్బాలో ఉమాదేవి 9.2 జీపీఏ సాధించింది. హస్నాబాద్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి 8.5 జీపీఏ సాధించారు.

ప్రజా సమస్యలు పట్టని ఎమ్మెల్యే

- తీరు మార్చుకోకుంటే అడ్డుకుంటాం
- కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి

వికారాబాద్ అర్బన్: ప్రజల కష్టాలు, వారి సమస్యలను ఎమ్మెల్యే ఆనంద్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశం అనంతరం ఆయన మాట్లాడారు. సమీక్షకు ముందు ఎమ్మెల్యే ఇంట్లో సమావేశమై.. తరువాత ఇక్కడికి వచ్చి పది నిమిషాల్లో కౌన్సిలర్లు వెళ్లిపోవడం ఏంటని ప్రశ్నించారు. ప్రతిసారి ఇలా జరుగుతుందని విమర్శించారు. ఆరు నెలల తరువాత సమావేశం జరిగితే.. ఇదేనా వారి చిత్తశుద్ధి అంటూ మండిపడ్డారు. అత్యవసరమైన తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యంపై కాకుంటే బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇంకా దేనిపై మాట్లాడతారో చెప్పాలని, ఉద్దేశపూర్వకంగానే డీసెంట్ నోటీస్ ఇచ్చినట్లు ఆరోపించారు. నిధులు దుర్వినియోగం అయినప్పుడు డీసెంట్ నోటీస్ ఇవ్వాల్సి ఉంటుందని, కౌన్సిలర్లు ఈ విషయం తెలుసుకోకుండా నోటీసులు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే తీరు మార్చుకోకుంటే ఎమ్మెల్యే, కౌన్సిలర్లను ఎక్కడికక్కడ అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.

తలకు కవచం.. కుటుంబానికి రక్ష

హెల్మెట్ ధరించి..
ప్రాణాలు కాపాడుకోండి: పోలీసులు

కొడంగల్: హెల్మెట్ తలకు కవచంలా.. కుటుంబానికి రక్షణగా నిలుస్తుందని ఎస్ఐ రవిగౌడ్ అన్నారు. బుధవారం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ ధరించని వాహనదారులను ఆపి అవగాహన కల్పించారు. ఎన్ని డబ్బులు పెట్టినా పోయిన ప్రాణాలు తిరిగి రావని, తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలను రోడ్డుమీదకు తెస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

నవాబుపేటలో..


నవాబుపేట: వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

నవాబుపేట: ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని మోమిన్‌పేట సర్కిల్ సీఐ వెంకటేశం అన్నారు. మండల కేంద్రంలోని పీఎస్ ఎదుట హెల్మెట్ లేకుండా వెళ్తున్న 50 మంది ద్విచక్ర వాహనదారులను ఆపి వారికి హెల్మెట్ ఉపయోగాలను తెలిపారు.

దళారులకు ధాన్యం విక్రయించవద్దు

కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు

దౌల్తాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలని, దళారులకు అమ్మి నష్టపోవద్దని సర్పంచ్ ప్రవళిక అన్నారు. బుధవారం యాంకి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులకు కేంద్రాల వద్ద ఇబ్బందులు రాకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

కుల్కచర్లలో..

కుల్కచర్ల: రైతు సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ సత్యహరిశ్చంద్ర, జెడ్పీటీసీ రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం కుల్కచర్ల, సాల్వీడులో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం శోభ, సాల్వీడు సర్పంచ్ బాలయ్య, నాయకులు కృష్ణయ్య, మహిళా సమాఖ్య సిబ్బంది, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మేలు

యాలాల: ప్రభుత్వ మద్దతు ధరతో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలతో రైతులకు మేలు కలుగుతుందని సర్పంచ్ సిద్రాల సులోచన అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ గోవిందమ్మతో కలిసి ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2,060. బీ గ్రేడ్‌కు రూ.2,040లుగా నిర్ణయించినట్లు తెలిపారు.


దౌల్తాబాద్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

పరిగి: తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని వైఎస్ఆర్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ కోళ్ల యాదయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పార్టీ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అకాల వర్షాలతో రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకెళ్తే ధాన్యం ఎండలేదని రైతులను వెనక్కి పంపిస్తున్నారని మండిపడ్డారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పి, ఇప్పుడు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు. రైతులు కొనుగోలు కేంద్రానికి ఏరకంగా ధాన్యాన్ని తీసుకువచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

పరిగి: వినతిపత్రం అందజేస్తున్న వైఎస్ఆర్‌టీపీ నాయకులు